వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 06 డిసెంబర్ 2022

యువనేత రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ప్రారంభం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 5ప్రభాతవార్త:

కలసపాడు మండలంలోని మామిళ్ళపల్లె, మహానందిపల్లె గ్రామాల పరిధిలో సోమవారం సాయంత్రం బద్వేల్ నియోజకవర్గ తెదేపా యువనేత రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాల కాలంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నరో ఆయా గ్రామ ప్రజలకు కరపత్రాలు పంపిణీ కుప్పంగా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డా.ఉషశ్రీ

రాయచోటి టౌన్.డిసెంబర్ 05 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి జిల్లా వ్యాధినిరోదక టీకాల అధికారిని డా.ఉషశ్రీ సోమవారం శ్రీవల్లి హాస్పిటల్, అర్చన స్కానింగ్ సెంటర్, అమీన్ నర్సింగ్ హోం, మురళీ హాస్పిటల్, మదర్‌నర్సింగ్ హోం లోని స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గర్భస్త పిండ లింగ నిర్ధారణ పరిక్షలు చేయడం చట్టరిత్యా నేరమని ఎవరయితే పరీక్షలు చేసినట్లు రుజువయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్కానింగ్ సెంటర్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో దేవ, సిరోమణి హెల్త్ ఎడ్యుకేటర్ రాజగోపాల్ పాల్గొన్నారు.

నేడు సిఎం వై.ఎస్. జగన్ కడపకు రాక

కడప కార్పొరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి నేడు కడపకు రానున్నారు. పెద్ద దర్గా ఉడుసు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. అనంతరం మాధవి కన్వెన్షన్ సెంటర్‌లో జరుగునున్న ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజరుకానున్నారు. అన్ని ఏర్పరులను జిల్లా అధికారులు పూర్తి చేశారు. ఉ. 10 గం.లకు తాడేపల్లి లోని తన నివాసం నుంచి సీఎం రోడ్డు మార్గం బయలుదేరి గన్నవరం ఎయిర్ పోర్టు కు 10.20 చేరుకోనున్నారు. 10.30 నుంచి హెలికాప్టర్ లో కడప విమానాశ్రయానికి 11.15 కు సీఎం చేరుకొనున్నారని అధికారులు వెల్లడించారు. అక్కడ పది నిమిషాలు నాయకులతో ముచ్చటిస్తారు. 11:25 ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన 11.40 పెద్ద దర్గా చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12.10 కు రోడ్డు మార్గం గుండా నేరుగా మాధవి కన్వెన్షన్ సెంటర్ లో జరగబోయే మల్లికార్జున్ రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు 12.25 లకు హాజరుకానున్నారు. 12.45 కు బయలుదేరి కడప విమానాశ్రయానికి 1.5 కు చేరుకుంటారు. అక్కడ స్థానిక నాయకులతో ముచ్చటించనున్నారు. మ.1.30 లకు కడప నుంచి ఫ్లైట్ లో 2.15 గం.లకు గన్నవరం విమానాశ్రయంకు చేరుకుంటారు. 2.20 రోడ్డు మార్గం గుండా మ. 2.40 కల్లా సీఎం తాడేపల్లి తన నివాసానికి చేరుకుంటారని అధికారులు పేర్కొన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

- బందోబస్తు విజయవంతమయ్యేలా సమిష్టిగా కృషి చేయండి

- పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ అన్బురాజన్ దిశా నిర్దేశం

కడప క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కడప నగర పర్యటన నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. రాష్ట్ర సీఎం మంగళవారం నగరానికి విచ్చేస్తున్నారు. ప్రఖ్యాత పెద్ద దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. అనంతరం రాయచోటి రహదారిలో మాధవి ఫంక్షన్ హాలులో ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి కుమార్తె రిసెప్షన్‌కు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే హోంగార్డుల నుంచి పోలీసు ఉన్నతాధికారులతో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. సీఎం నగరానికి విచ్చేసింది మొదలు తిరిగి వెళ్లేంత వరకు చేపట్టాల్సిన బందోబస్తును సెక్టార్ల వారీగా విభజించారు. నగరంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా రూపొందించిన బందోబస్తు ప్రణాళికను వివరిస్తూ సెక్టార్ల వారీగా విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలన్నారు. విమానాశ్రయం నుంచి సీఎం కాన్వాయ్ వెళ్లే దారిలో పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో ఎపోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, దిశ డీఎస్పీ వాసుదేవన్, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్, పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు వెంకట కుమార్, రాజా ప్రభాకర్, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్ బాషా, జార్జ్, వీరేష్, సోమశేఖర్ నాయక్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన వినతులు పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు

-జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాయచోటి.డిసెంబర్ 05 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన ప్రజలలో బలమైన నమ్మకాన్ని కలిగేలా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని జిల్లా అధికారులను జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో స్పందన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌వో సత్యనారాయణ, భూములు సర్వేవిభాగం సహాయ సంచాలకులు జయరాజ్, జిల్లా నలుమూలల ప్రజలు నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన వినతలు పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఆయా శాఖలలో తమ క్రింది స్థాయి అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిశీలించి బియాండ్ ఎస్ ఎల్ ఎ లోకి ఏ ఒక అర్జీ వెళ్లకుండా వెంటనే పరిష్కరించాలని జెసి జిల్లా అధికారులు ఆదేశించారు. గడువు దాటి ఒక్క సమస్య కూడా ఉండకూడదన్నారు. అధికారులందరూ కూడా బాధ్యతో సీరియస్‌గా తీసుకుని స్పందన సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిష్కారం గురించి అర్జీదారులకు అర్థమయ్యే విధంగా పూర్తి వివరాలతో ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు ఎక్కడెక్కడికి వెళ్లారు ఏమి చేశారు క్షేత్రస్థాయిలో పర్యటించిన టూర్‌డైరీని రిపోర్ట్ చేయాలన్నారు.

అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, డిసెంబరు 05 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయ్ రామరాజుతో పాటు జేసీ సాయికాంత్ వర్మ, డిఆర్వో గంగాధర్ గౌడ్, డ్వామ, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నరసింహులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, డి ఎం అండ్ హెచ్ ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపర్ ఇన్ టెన్ డెంట్ డా. వెంకటేశ్వర రావు, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మెప్మా పీడి రామమోహన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వర రావు, సమగ్ర శిక్ష ఏపిసి ప్రభాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

దేశంలోనే ఆదర్శం జగనన్న శాశ్వత భూహక్కు రక్ష పథకం

దళారి వ్యవస్థను రూపుమాపేందుకే సిఎం నిర్ణయం

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

సీతారాంపురంలో మహిళా రైతుకు శాశ్వత భూహక్కు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి తదితరులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 5 ప్రభాతవార్త

దేశంలోనే మొదటిసారిగా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రాష్ట్రంలో రైతుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత భూహక్కు భూరక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.

సోమవారం మండలంలోని సీతారాంపురంలో ప్రయోగాత్మకంగా పథకంపై సమగ్ర నిర్వహించి 132 మంది రైతులకు శాశ్వత హక్కు పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రైతులకు హక్కు పత్రాలను ఎమ్మెల్యే, ఆర్‌డిఒ కోదండరామిరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు తమ భూములు ఉండి కూడ ప్రయోజనాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హక్కు ఉండి కూడా ప్రయోజనం పొందలేని పరిస్థితి నుండి రైతులకు శాశ్వతంగా రక్షణ కల్పించేందుకే సిఎం పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. మొన్నటివరకు అస్తవ్యస్థంగా ఉన్న రికార్డులను సమగ్రంగా సిద్ధం చేసి వివాదాలకు తావులేకుండా ప్రతిరైతు భూమి హద్దులను కూడ సిద్ధం చేసిన ఘనత దేశంలోనే జగన్ సర్కార్‌కు దక్కిందన్నారు. ఎంతగా అంటే తమ భూములపై వేరెవరూ సవాల్ కూడా చేయలేని పరిస్థితిని ఈ పథకం ద్వారా రూపొందించారన్నారు. రెవెన్యూ అధికారులు పక్కాగా సర్వేచేసి రైతులకు హక్కు పత్రాలను సిద్ధం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి వైస్ ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి, వైకాపా నేతలు ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి, తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపిడిఒ బాలమునిస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో తరలిపోతున్న పరిశ్రమలు

-యువతకు ఉద్యోగాలు కరువు -అన్ని వర్గాలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి

-కార్పోరేషన్‌ల ద్వారా రూపాయి కూడా రుణమివ్వని వైనం : రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటి.డిసెంబర్ 05 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోమన్‌రెడ్డితో పాటు ఆ పార్టీకి చెందిన నాయకులు, మంత్రులు దన దాహానికి రాష్ట్రంలోని పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని కొత్తగా ఒక్క పరిశ్రమ కూడా రావడానికి పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని రాయచోటి నియోజవకర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సోమవారం రాయచోటి పట్టణం కొత్తపల్లిలో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విదానాలను వివరిస్తూ టీడిపి పాలనలో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి కూడా అనూహ్యమైన స్పందన లభించింది. పేదలను రైతులను ఆదుకున్న ఘనత టీడిపిదేనన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. సొంత బ్రాండ్‌లతో మద్యం అమ్ముతూ పేదలకు అన్యాయం చేస్తూ దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వైసిపి పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే పేద బడుగు బలహీన వర్గాలలో వెలుగు నింపాలంటే వైసిపి పాలన పోయి తెలుగుదేశం పార్టీ పాలన రావాలని రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఉత్తుత్తి బటన్‌లు నొక్కుతూ కలరింగ్ ఇవ్వడం తప్ప రాష్ట్ర ప్రజలకు వనగూరినది ఏది లేదన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి కక్ష సాధించడం వేదించడం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. కార్పోరేషన్‌ల ద్వారా ఒక్క రూపాయి కూడా లోన్ మంజూరు చేశారా అంటూ ప్రశ్నించారు. 55 కార్పోరేషన్‌లును ఏర్పాటు చేసి కనీసం వాటి ద్వారా ఆయా సామాజిక వర్గాలకు ఒక్క రూపాయి సహాయం జరిగిందా అంటూ ఆయన ఎద్దేవ చేశారు. బీసి గర్జన అంటూ వేలాది మందిని తరలించి వారికి ఏమి చేశారో చెప్పాలని రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నేడు చంద్రబాబు నాయుడు ఎక్కడికి వెళ్లినా ప్రజలు, యువత ఆకర్షితులవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, మెహతాజ్‌బేగం, పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి, రూరల్ అధ్యక్షులు మురికినాటి సుబ్బారెడ్డి, సత్యారెడ్డి, జాబీర్, మహబూబ్‌బాష, మాబు, ఆలి, సోనిరాజ్ కలీం, హుస్సేన్, ఇలియాజ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మామిడి చెట్లు నరికివేత

కంచె ధ్వంసం

న్యాయం చేయాని ఎఎస్పీని కోరిన దళిత మహిళా రైతు

సుండుపల్లె, డిసెంబరు 05 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రానికి సమీపములో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి ఎదురుగా ఉన్న సర్వే నెంబరు 425-ఎలో 1:45 సెంట్లు పొలంలో బుర్రలదిన్నే హరిజనవాడ కు చెందిన మహిళ రైతు మామిడి చెట్లు పెంచుకొంటున్నారు ఆదివారం రాత్రి ఎమ్మెల్యే సోదరుడు మేడా విజయ శేఖర్ రెడ్డి, రఫీక్ ల అనుచరులు , సుమారు రెండు లక్షలు ఖర్చు చేసినాటిన రాతి కూపాలు కంచె కూల్చేసి 3 సం ల వయస్సుగల 88 పైగా మామిడి చెట్లను నరికి వేశారని అదనపు ఎస్పీకి దళిత మహిళ రైతు లక్ష్మీదేవి విన్నవించారు. గత 20 రోజుల క్రితం నాదగ్గరికి ఆయన అనుచరులు వచ్చి భూమి ఇవ్వాలని అడగగా నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు నా జీవనం ఈ భూమి మీదనే ఆధారపడి బ్రతుకుతున్నాను ఇవ్వలేను అంటే బెదిరించినట్లు తెలిపారు. ఇవ్వకపోతే నువ్వు ఎలా తోట సాగు చేస్తావో చూస్తాను. నిన్ను నీ బిడ్డలను చంపేస్తామని బెదిరించినట్లు ఏఎస్పీ ఎదుట తెలిపారు దళితురాలుయన నాకు న్యాయం చేయాలని అదనపు %ంజూ% ని కోరారు ఈ విషయమై..టీ సుండుపల్లి యస్ ఐ రామకృష్ణను.. వివరాలు. అడుగగా 5 మంది పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

రహదారిలో వెళ్ళాలంటే తప్పని తిప్పలు

రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు

అధికారులు చొరవ చూపాలంటున్న ప్రజలు

రోడ్డుకు అడ్డంగా పెట్టిన తోపుడు బండ్లు.

బద్వేలు అర్బన్, డిసెంబరు 05 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్ ఫాతిమా మసీదు నుండి వెంగమాంబ నగర్‌కు వెళ్ళాలంటే మసీదు కాంప్లెక్స్ సందులో తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు రోడ్డుకు అడ్డంగా పెట్టడంతో ఆ రహదారిలో పాదాచారులు, వాహనదారులు వెళ్ళాలంటే అనేక ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వెంగమాంబ నగర్‌కు చెందిన ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్ళే సమయంలో రోడ్డుపై తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు అక్కడ రోడ్డుపైన పెట్టడంతో ఎంతసేపు వాహనాలు హారన్ కొట్టినా కూడా స్పందించడం లేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన పోలీసు అధికారులు వెంగమాంబ నగర్‌కు వెళ్ళే రహదారిలో రోడ్డుపై తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు నిలఁకుండా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

సిద్దవటం రోడ్ ఫాతిమా మసీదు కాంప్లెక్స్ సందు నుండి వెంగమాంబ నగర్‌కు వెళ్ళే రహదారిలో రోడ్డుపైన ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు పెట్టడంతో ఆ రహదారిలో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. కనీసం ద్విచక్ర వాహనాలు వచ్చేటపుడు కూడా రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు మరియు ఆటోలు పక్కకు కూడా తీయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై పోలీసు అధికారులు చొరవ తీసుకోవాలి.

- షేక్ గౌస్ బాష, వెంగమాంబ నగర్ వాసి.

వెంగమాంబ నగర్‌కు వెళ్ళే రహదారిలో రోడ్డుపై నిలుపుతున్న తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలను రోడ్డుపై ఉంచకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెట్టి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తే అటువంటి వాహనదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

- అర్బన్ ఎస్ఐ కత్తి వెంకట రమణ.

వచ్చారు.. వెళ్లారు.. తూ..తూ.. మంత్రంగా మండల సమావేశం

- ప్రజాపాలనను అధికారులు విజయవంతం చేయండి

- మండల మీట్‌లో నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల సర్వసభ్య సమావేశం సోమవారం చప్పగా సాగింది. ఈ మండల మీట్‌కు అధికారులు వందశాతం హాజరై వచ్చామా.. పోయామా అనే రీతిలో తమ అభివృద్ధి నివేదికలను గ్రామ సభకు వివరించారు. కేవలం గంటన్నర లోపే మండల మీట్ ముగియడం విశేషం. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి మండల మీట్ ప్రారంభించి అధికార యంత్రాంగం రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రతి గడపకు చేర్చే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే మండలంలో ఎమ్మెల్యే సహకారంతో మల్లయ్యకొండ అభి వృద్ధి, ప్రతి గ్రామానికి రోడ్లు, తాగునీరు సౌకర్యం, నిరు పేదలకు ఇళ్ల పట్టాలతో పాటు జగనన్న కాలనీల నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం అధికారుల పర్యవేక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు సైతం సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి అధికారుల సమన్వయంతో పరిస్కారానికి ముందుండాలని సూచించారు. అనంతరం తహసీల్దారు కళావతి, ఏవో రమణకుమార్, ఏపీఎం గంగాధర్, ఏపీఓ మాధవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఏఈ అశోక్, సీఆర్ హరినాథ్, హౌసింగ్ సుజాత, ఎంఈవో త్యాగరాజు, సూపర్‌వైజర్ శ్వేత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ షబీన్‌తాజ్, కోసవారిపల్లి డా.నిరంజన్‌కుమార్‌రెడ్డి, హార్టీకల్చర్, సెరికల్చర్, ఆర్టీసీ, వాటర్‌షెడ్, ఎక్సైజ్‌శాఖ అధికారులు తమ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను సభ్యులకు వివరించారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సూచనలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని ఇందుకు ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. మండల్ మీట్‌లో ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కార హామీ ఇచ్చారు. ఈ మండలం సమావేశంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, కోఆప్షన్ మెంబర్ జమాల్‌బాషా, వైస్‌ప్రెసిడెంట్లు కోటిరెడ్డి, కరీం, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజని, సురేంద్ర, ఆర్‌బీకే ఛైర్మన్‌రెడ్డి, మల్‌రెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు భార్గవ్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, పద్మశాలి రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, వీఆర్వోలు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో విషాదం

విద్యార్థి మృతదేహం

వేంపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త :

ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో ఇంజినీరింగ్ నాల్గో సంవత్సరం చదువుతున్న వెంకటసాయిశంకర్ అనే విద్యార్థి గుండెపోటుతో మృతి చెందారు. ఇతను బి.కోడూరు మండలం గోవిందవురానికి చెందిన వాడు. మృత దేహాన్ని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి అధికారులు తరలించారు.

న్యాయ రాజధానిపై ప్రజలు మెప్పుదల లేదు : పంతగాని

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 5 ప్రభాతవార్త

వైసిపి నాయకులు చేపట్టిన న్యాయ రాజధానిపై రాష్ట్ర ప్రజల మెప్పు లేదని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. సోమవారం పంతగాని నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం కర్నూలులో న్యాయ రాజధానిపై వైసిపివారు నిర్వహించిన కార్యక్రమం పట్ల రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇది కేవలం ఇటీవల తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు తండోపతండాలుగా రావడంతో దిక్కుతోచని వైసిపి నాయకులు కక్ష్య కట్టుకొని చిన్నారులను, ద్వాకా మహిళలను, ప్రజలను భారీగా కర్నూలుకు తరలించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మెప్పించేందుకు చేసిన ఒక వినూత్న కార్యక్రమమని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని వైసిపి వారు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి పతనం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. రాయలసీమ ముద్దుబిడ్డగా తాను కూడ ఈ ప్రాంతానికి చెందినవాడినని, అయితే అమరావతి రాజధానికే రాష్ట్ర ప్రజలు కట్టుబడి ఉన్నారని ఇది ముఖ్యమంత్రిని ఊహల పల్లకీలో ఎక్కించేందుకు వైసిపి నాయకులు ఆడుతున్న డ్రామా అని ఆయన అన్నారు. రాష్ట్రంలో సువర్ణ యుగం చంద్రబాబునాయుడికే సాధ్యమని ఆయన పాలనలో నీతివంతమైన సంక్షేమ పాలన త్వరలో రాబోతున్నదని పంతగాని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రధాన కార్యదర్శి ముండ్ల అమర్, కస్తూరి దినేష్‌నాయుడు, దళిత నాయకుడు కూని చంద్రయ్య, శంకరయ్య, మస్తాన్, హరితో పాటు తెలుగుదేశానికి చెందిన అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాను క్షయ నిర్మూలన జిల్లాగా తీర్చిదిద్దుదాం

**-జాయింట

ప్రథమ చికిత్సలపై అవగాహన అవసరం

కలికిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

ప్రథమ చికిత్సలపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని జేఎన్ టియు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అపర్ణ అన్నారు. జేఎన్టియు కళాశాలలో ప్రిన్సిపాల్ పివి.సత్యనారాయణ ఆదేశాల మేరకు యూత్ రెడ్‌క్రాస్ వారి ప్రోత్సాహంతో విద్యార్థులకు ప్రథమ చికిత్సలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్‌యూత్ సభ్యులు ప్రమాదాలు జరిగినపుడు ప్రథమ చికిత్సలు ఎలా చేయాలి, ప్రమాదాలు ఎలా నివారించాలి, ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ఎలా కాపాడాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సుభాష్, కళాశాలలోని వివిధ విభాగాల అధ్యాపకులు, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

బిసి గర్జనను విజయవంతం చేయండి

రామసముద్రం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

ఈనెల 7న విజయవాడలో జరిగే బిసి గర్జనను విజయవంతం చేయాలని బిసి సెల్ అధ్యక్షులు నరసాపురం తిమ్మయ్య తెలిపారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో బిసి నాయకులు కనగాని గెవెన్న, నరసాపురం తిమ్మయ్య, దొడ్డిపల్లె ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 7న విజయవాడలో జరిగే బిసి గర్జనకు లక్షలాది మంది తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ బిసి గర్జనకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సర్పంచ్‌లు రెడ్డప్పనాయుడు, సుభాస్, చరణ్, నరసింహులు, కత్తి వాలెప్ప, ఈశ్వర్, నరసాపురం తిమ్మయ్య, నారాయణ కేశవ, వెంకటరమణ పాల్గొన్నారు.

నియోజకవర్గ బిసిఎల్ అధ్యక్షులుగా తిమ్మయ్య

రామసముద్రం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

రామసముద్రం మండంలోని వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులుగా నరసాపురం తిమ్మయ్యను నియామకం చేశారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి నుంచి ఉత్తర్వులు అందాయి. దీంతో తిమ్మయ్య సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో బిసిగర్జనపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీకి ఎన్నో సేవలు చేసినందుకు గానూ నాకు ఈ పదవి లభించినట్లు పేర్కొన్నారు. నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి కి, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు రుణపడి ఉంటా ననీ, వచ్చే ఎన్నికల్లో మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని

ఫుల్ స్టాక్ వెబ్ డెవలెప్‌మెంటులో ఉద్యోగ అవకాశాలు మెండు

కురబలకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

ఐటి సెక్టార్‌కు చెందిన ఫుల్‌స్టాక్ వెబ్ డెవలెప్‌మెంట్‌లో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని బెంగుళూరుకు చెందిన ఇండియా ఓరాకిల్ టెక్నికల్ లీడ్, పూర్వ విద్యార్థి మునిస్వామి తెలిపారు. సోమవారం మిట్స్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంసిఏ విద్యార్థులకు జావా, ఫుల్‌స్టాక్ వెబ్ డెవలెప్‌మెంట అనే అంశంపై ఆయన గెస్టు లెక్చరర్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకుంటే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో కమ్యూనికేషన్స్‌కు దోహదపడుతుందని తెలిపారు. పూర్తిస్తాయిలో ఫుల్‌స్టాక్ డెవలపర్‌లు ఫ్రెంట్ అండ్ బ్యాక్ ఎండ్ కోరింగ్ రెండింటిలోనూ ప్రావీణ్యం కలిగి వెబ్‌సైట్లలో వినియోగదారుల పరస్పర చర్యల రూపకల్పన వెబ్‌సైట్ కార్యాచరణ కోసం సర్వర్లు డేటా బేస్‌లను అభివృద్ధి చేయడం మొబైల్ ప్లాట్‌ఫామ్‌ల కోసం కోడింగ్ చేయడం డెవలపర్ వద్ద ప్రాథమిక భాద్యత అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ రెడ్డి, విభాగాదిపతి నవీన్‌కుమార్, కోఆర్డినేటర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి అమానుషం

కురబలకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

పుంగనూరులో జనసేన నేత రామచంద్రయాదవ్ ఇంటిపై వైసిపి మూకల దాడి చేయడం అమానుషమని టిడిపి రాజంపేట బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ అన్నారు. సోమవారం అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఓపక్క బిసి గర్జన అంటూనే మరో పక్క బిసిలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి చేస్తుంటూ పోలీసులు ప్రేక్షతపాత్ర వహించడం సిగ్గుచేటు అన్నారు. వైకాపా కార్యకర్తలు, మంత్రి అనుచరులు, రౌడీమూకలు దాడి చేసి ఇంటిలోని వస్తువులను ధ్వంసం చేయడం తగదన్నారు. జగన్ ప్రభుత్వం బిసిలకు అండగా ఉంటుందని ప్రజల ముందు బూటకపు నాటకం ఆడుతోందని ఆరోపించారు. ఎన్ని దాడులు చేసినా, విద్యంశాలు సృష్టించిన వారు భయపడరని తెలిపారు. బిసిల పక్షపాతి టిడిపియేనని గుర్తు చేశారు.

మంత్రి పెద్దిరెడ్డిపై అసత్య ఆరోపణలు తగదు

కురబలకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

పుంగనూరులో జనసేన నేత రామచంద్రయాదవ్ ఇంటిపై జరిగిన దాడిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు చేయడం టిడిపి నేతలకు తగదని తంబళ్ళపల్లె నియోజకవర్గ వైకాపా నేతలు అన్నారు. సోమవారం అంగళ్ళులో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ దాడిని మంత్రి అనుచరులు దాడి చేశారని టిడిపి నేతల ఆరోపణలు చేయడం రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. జగన్ ప్రభుత్వం బిసిలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక ప్రాధాన్యత కల్పించిందని తెలిపారు. టిడిపి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బి.కొత్తకోట జడ్పిటిసి రామచంద్రయాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రజని సురేంద్ర, మండల ఎంపిపి బి.దస్తగిరిసాబ్, బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర పద్మశాలిసంఘం డైరెక్టర్ సురేంద్రనాథ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

సంచార జాతులకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త

స్థానిక ఎన్జిఓ కల్యాణ మంటపం నందు సోమవారం కడప జిల్లా సంచార జాతుల అవగాహన సభ జరిగింది. కడప జిల్లా ఎంబిసి కార్పొ రేషన్ డైరెక్టర్ కత్తి విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, పలువు సంచార కులాల, తెగలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొనగా, ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్ ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం వ్యవస్థాప అధ్యక్షుడు పెండెం వీరన్న, ఎంపీపీ సాన బోయిన శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన జాతులు, కులాలకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించటంలో ఎంతగానో కృషి చేస్తోందని, ఎంబిసి కార్పొరేషన్ ద్వారా సంచార జాతులు కులాలను ఏకం చేస్తూ, ఐకమత్యంగా కలిసి సమస్యలపై చేర్చించటానికి వేదికను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి పథకం ద్వారా తమ పిల్లలను చదివించుకుటూ, ప్రభుత్వం కల్పించిన పలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతూ, తమ జాతి వృత్తులను గౌరవిస్తూ వాటిని విడనాడక సమాజంలో గౌరవ స్థానం సంపాదించుకున్నామని హర్షం వ్యక్తం చేశారు.

వివేకానంద సేవ రత్న పురస్కారం

ప్రొద్దుటూరుఅర్బన్ డిసెంబర్ 5, ప్రభాతవార్త

వివేకానంద ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా పసుపుల వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అండ్ ఫౌండర్ పసుపుల సుబ్బరాయుడుకి వారు చేస్తున్న సేవలను గుర్తించి ఎన్ఆర్ఐటి కాలేజీ నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు సినీ హబ్ రాజేశ్వర్ రెడ్డి, చిత్త రవిప్రకాశ్ రెడ్డి సమక్షంలో అవార్డు ప్రధానం చేశారు. పసుపుల సుబ్బరాయుడు మాట్లాడుతూ వివేకానంద సేవరత్న పురస్కారం అందించిన వివేకానంద ఫౌండేషన్ యజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

దివ్యాంగులు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:

దివ్యాంగులు తమ పనులు తాము చేసుకోవడానికి ఉపకరణాలు దోహద పడతాయని సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం కడప నగరం లోని భవిత సెంటర్ ఆవరణలో దివ్యాంగులకు ఉచిత వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లా డారు. దివ్యాంగులకు వారి తల్లిదండ్రులు అండ గా నిలవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలకు వారిని క్రమం తప్పక తీసుకురావాలని కోరారు. భవిత సెంటర్‌లో వారికి ఉచిత విద్యతో పాటు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి ఏడాది దివ్యాంగులకు ఉచిత వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి పరికరాలు అందిస్తున్నా మని సూచించారు. త్వరలో దాదాపు 150 మందికి పైగా ఉచిత పరికరాలు అందించనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా సమన్వయకర్త మిట్టా కేశవరెడ్డితో పాటు వివిధ మండలాల ఐఈ ఆర్పీలు, దివ్యాంగులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎం గారూ.. గో బ్యాక్

– ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు

కడప వైద్య విభాగం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతను ఆదుకోలేని ముఖ్య మంత్రి తక్ష ణమే రాజీనామా చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు తన కార్యాలయంలో మాట్లాడారు. గతంలో ఏపీకి ప్రత్యేక హోదా తెస్తానని ప్రతి సంవత్సరం నిరుద్యోగ యువతీ యువకులకు 2.30లక్షల ఉద్యోగాలు ఇచ్చి ఆదుకుంటానని చెప్పి కేవలం 6500 పోస్టులు విడుదల చేయడం దారుణ మన్నారు. విద్యార్థులను, యువత ను పేదరికంలోకి నెట్టేయడం దారుణమన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను 10 సంవత్సరాల నుంచి శంకు స్థాపనలు చేస్తున్నారే తప్ప ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని ఘనత టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలదన్నారు. వెంటనే ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనిపక్షం లో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం అయిన ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర నాయకులు విజయ్, దినేష్‌లు పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన బీసీలకు

జమ్మలమడుగు, డిసెంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా జనాభా ఉన్న వెనకబడిన తరగతుల (బీసీ)కు మూడున్నర సంవత్సరాల నుంచి తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది. చేతి వృత్తులు, కులవృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి, పురోభివృద్ధి మృగ్యమైపోయిందని బీసీలకు ఇదేం కర్మ అని కొండాపురం తెదేపా బీసీ నాయకులు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 56 కార్పొ రేషన్లు ఏర్పాటు చేసినారూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని, షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలన్నారు. బీసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పొన్నాతోట శ్రీను, అడ్వకేట్ సూర్యపెద్దిరాజు, కళాయిగిరి, ఖాదీర్, పొన్నాతోట మల్లికార్జున్, అంజి, బాలు, దస్తగిరి, నెల్సన్, జయచంద్ర ప్రసాద్, ఫిలీప్, మైలవరం తులసి, ఎంఎం బాషా, నజీర్,గౌస్‌మొహిద్దీన్, మాబాషా, జీకే గైబు, మున్నా పాల్గొన్నారు.

స్పందన దరఖాస్తులు పరిష్కరించాలి

దువ్వూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త:

ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ రమా కుమారి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తు లను స్వీకరించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చే సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాలను కాలపరిమితిలోగా విచారణ జరిపి నివేదిక అందించాలన్నారు. మీసేవ, సచివాలయాల నుంచి వచ్చే దర ఖాస్తులను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు షఫీ, వీఆర్వోలు పాల్గొన్నారు.

సునీత, నరేష్‌లపై చర్యలు తీసుకోవాలి

– మానవ హక్కుల సంస్థ జాతీయ ఛైర్మన్ ఎస్.రామాంజనమ్మ

కడప వైద్యవిభాగం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

కొండాపురం మండల సమైక్య అధ్యక్షురాలు రమీజా, మండల సమైక్య కార్యదర్శి బి.కుళాయమ్మపై సునీత నరేష్ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంస్థ జాతీయ ఛైర్మన్ ఎస్.రామాంజనమ్మ తెలిపారు. సోమవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొండాపురం మండల సమాఖ్య కార్యాలయంలో పనిచేసే సునీత ఆఫీస్ సిబ్బందితో, అక్కడికి వచ్చిన మహిళలతో దురుసుగా వ్యవహరించడం సరైంది కాదని చెప్పినందుకు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమీజా, కార్యదర్శి కుళాయమ్మలపై దాడి చేశారన్నారు. ఈ విషయంపై కొండా పురం పోలీసు లకు వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో కోశాధికారి సరళాదేవి, ఏపీఎం ఓబులేసులు పాల్గొన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి ఉద్యోగాలు కల్పించాలి

కడప ఏడురోడ్లు, డిసెంబరు 5, ప్రభాతవార్త:

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి 25వేల మందికి ప్రత్యక్షంగానూ, లక్ష మందికి పరోక్షంగానూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వాలు ఆ ఊసే ఎత్తడం లేదని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సి.బషీరున్నీసా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 2007లో అప్పటి సీఎం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. 2019 ఎన్నికల ముందు అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అధికారంలోకి వచ్చిన జగన్ తండ్రి ఆశయ సాధననాన్ని నేను నెరవేరుస్తానని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే పాదయాత్రలో ఈ ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య విజ్ఞప్తి చేస్తున్నాం. ఇంటింటికి వెళ్లి జాగృతి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బషీరున్నీషాగౌసియా సిరాజ్, షహనా ముంతాజ్ పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి : డీవైఎఫ్ఐ

జమ్మలమడుగు, డిసెంబరు 5, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లాడుతూ 4 సంవత్సరాల నుంచి ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ రాకపోవడంతో లక్షలాది మంది యువత వయసు లేదు అనే కారణంతో నేడు అనర్హులుగా మారారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల అభ్యర్థుల వయోపరిమితిని 5 సంవత్సరాలు పెంచి పరీక్ష గడువును నెల వాయిదా వేయాలని సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం 20100 ఎస్సై కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డేవిడ్‌రాజ్, ఎల్లయ్య, నాయకులు మన్సూర్, శివ, హాజీ బాషా పాల్గొన్నారు.

సనాతన ధర్మం పాటిద్దాం

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని ప్రచారం చేసి రక్షించాలని తిరుపతికి చెందిన రాధామనోహర్ స్వామీజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు రామేశ్వరంలోని రాముల వారి చేతుల మీదుగా నైతిక శిల్పంను సోమవారం సందర్శించారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామీజీని అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు కలిసి ఆయన ఆశీర్వచనాలు పొందారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జొన్నలగడ్డ పవన్, భావన, జూనియర్ కళాశాల కరస్పాండెంట్ రాజారెడ్డి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరశివారెడ్డికి ఎమ్మెల్యే అభిమాని పాదయాత్ర

కమలాపురం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి కమలాపురం టీడీపీ ఎమ్మెల్యే టికెట్ రావాలని పాదయాత్రను వీరశివారెడ్డి అభిమాని గోవింద భక్తుడు చెప్పలి శ్రీనివాస్ సోమవారం మొదలు పెట్టారు. ఉదయం 9 గంటలకు కోగటం గ్రామం నుంచి తిరుమల వరకు పాదయాత్ర ప్రారంభించారు. వీరశివారెడ్డికి ఎమ్మెల్యే టికెట్‌తో పాటు వీరశివారెడ్డి ఆరోగ్యం, వారి కుటుంబం బాగుండాలని మొక్కు చెల్లించుకునేందుకు పాదయాత్రను చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వం వెంటనే 217 జీవోను రద్దు చేయాలి

– టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని వెనకబడిన తరగతులకు అన్యాయం జరుగుతున్న 25 జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బీసీలకు జరిగిన అన్యాయంపై టీడీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50శాతం జనాభా కలిగిన వెనకబడిన తరగతుల అభివృద్ధిపై ప్రభుత్వం చిన్నచూపు చూసిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలకు ఆధరణ, బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీల ఆర్థిక ఎదుగుదలకు గొడ్డలిపెట్టుగా నిలిచినట్లు చెప్పారు. అనంతరం టీడీపీ నాయకులు తమ సమస్యల వినతిపత్రాన్ని తహసీల్దారు కళావతికి సమర్పించారు. నిరసన కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, సీనియర్ నాయకుడు బేరి శ్రీనివాసులు, తెలుగు యువత నియోజక వర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, మ్యూజికల్ శివ, నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

బీసీ మహాసభను విజయవంతం చేయండి

తంబళ్లపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:

ఈనెల 7వ తేదీ విజయవాడలో జరిగే జయహో బీసీ మహాసభకు పెద్దఎత్తున బీసీలు రావాలని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బీసీల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి నియోజకవర్గంలో బీసీలకు పెద్దపీట వేసి ఎన్నడూ లేని విధంగా మార్కెట్ కమిటీల ఛైర్మన్, పార్టీ అధ్యక్ష పదవులతో పాటు కీలక పదవులు, ఎన్నికల్లో సైతం బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చిన ఘనత ఆయనదేనన్నారు. వారు చేసిన సేవకు నిదర్శనంగా జయహో బీసీ మహాసభకు ప్రతి ఒక్క బీసీ పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

కళాకారులతో ఎయిడ్స్‌పై అవగాహన

దువ్వూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రం బస్టాండు ఆవరణలో జయశంకర్ కళాజాత బృందం ఎయిడ్స్ వ్యాధిపై వీధి నాటకం ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి 4 మార్గాల ద్వారా వస్తుందని సురక్షితం కాని లైంగికం, కలుషిత రక్తం మార్పిడి, బ్లేడ్లు, సిరంజిల ద్వారా సోకే ప్రమాదం ఉందన్నారు. ఇది అంటు వ్యాధి కాదని, హెచ్ఐవీపై అనుమానం కలిగిన వ్యక్తులు 1097 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. హెచ్ఐవీ బాధితులను సమాజంలో గౌరవించాలని, అందరిలా జీవించేలా చూడాలన్నారు. కళాజాత బృందం అవగాహన పాటల ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు జయశంకర్, సుధాకర్, రాఘవేంద్రబాబు, జయరామయ్య, గురుస్వామి పాల్గొన్నారు.

దత్తసాయి మందిరంలో గీతా పారాయణం

కడప వైద్య విభాగం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

భగవద్గీత జయంతి దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న దత్తసాయి మందిరంలో గీతా పారాయణం జరిగింది. నిర్వాహకులు సింగమాల సుబ్బరామచంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివరామచంద్ర మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి మహాసంగ్రామంలో శ్రీమద్ భగవద్గీతను మార్గశిర మాసం ఏకాదశి రోజున ఉపదేశించినందున ప్రతి సంవత్సరం అదే రోజున గీతా జయంతి దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు.

ర్యాష స్థాయి పోటీలో జిల్లాకు రెండో స్థానం

కడప కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:

ఏపీ స్టాఫ్ టెన్నీస్ అసోసియేషన్, కర్నూల్ సాఫ్ట్ టెన్నీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 రోజులుగా రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో బాలికల విభాగంలో 2వ స్థానం సాధించినట్లు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ రేవంత్ ఏర్కొన్నారు. సెమీ ఫైనల్‌లో గుంటూరు మీద 2-1 తేడాతో విజయం సాధించామన్నారు. ఫైనల్‌లో కృష్ణా జిల్లాతో 1-2తో ఓడిపోయారు. కార్యక్రమంలో సాఫ్ట్ టెన్నీస్ బాలికల జట్టు కెప్టెన్ గ్రీహిత కోచ్‌లు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ లబ్దిదారులకు ఐదు లక్షలు పెంచాలి : సిపిఐ

గాలివీడు.డిసెంబర్ 05 ప్రభాతవార్త

నవరత్నాలలో భాగంగా జగనన్న కాలనీలో ఇల్లు నిర్మిస్తున్న లబ్దిదాఉలకు 1 లక్ష 80 వేల రూపాయల నుంచి 5లక్షలకు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి నచ్చుభాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై సోమవారం తహశీల్దార్ దైవాదీనంను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో లబ్దిదారులకు ఇల్లు కట్టుకోలేక పునాదులకే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇ

వాడుకుని వదిలేయడం చంద్రబాబు నైజం

ముస్లిం మైనారిటీ కమిషనర్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్

పీలేరు, డిసెంబరు 5 ప్రభాతవార్తః

తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకులను, కార్యకర్తలను అవసరానికి వాడుకుని వదిలివేయడం చంద్రబాబు నైజం అని ముస్లిం మైనారిటీ కమిషనర్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ అన్నారు. సోమవారం పీలేరు పట్టణంలోని కోటపల్లెలో జీవి. శ్రీనాథరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వదిలివేస్తే జగన్‌మోహన్‌రెడ్డి ఆదరించి పదవులు కల్పించారని అన్నారు. గతంలో తెదేపాలో పనిచేసిన సమయంలో నాతోపాటు పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవిశ్రీనాథరెడ్డిల సేవలను చంద్రబాబు ఉపయోగించుకుని గాలికి వదిలేశారని రాబోయే కాలంలో చంద్రబాబుకు ఓటమి తప్పదని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ఎంపీపీ సతీష్‌రెడ్డి, కేవి.పల్లె మాజీ జడ్పీటీసీ జయ రామచంద్రయ్య, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు చిన్నయల్లప్ప, మైనారిటీ యువనాయకులు అబ్దుల్ కలీమ్‌కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివద్ధి శూన్యం

పీలేరు,డిసెంబరు 4 ప్రభాతవార్తః

పీలేరు పట్టణంలోని ఇదేం ఖర్మ రాష్ట్రానికి పేరుతో కార్యక్రమం తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి అధ్యక్షతన ఇదేం ఖర్మ కార్య క్రమం మదనపల్లె టర్కింగ్, జేకే కాలనీ, ఎన్టీఆర్ నగర్‌లో చేపట్టారు. ముఖ్య అతిథులుగా తెదేపా రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, మాజీ జడ్పీ టీసీ మల్లెల రెడ్డిబాషా, మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, కొత్తపల్లె శ్రీనాథ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దళవాయి సురేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సాధికార కమిటీ కార్యదర్శి పురం రామమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, మాజీ మండల అధ్యక్షులు అమరనాథరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో యూనిట్ సభ్యులు ఇస్మాయిల్, సహదేవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జాఫర్, రవికుమార్, మహమ్మద్, రాజంపేట తెలుగుయువత అధికార ప్రతినిధి స్పోర్టు మల్లి, విజయ కుమార్, చంద్రయ్య, నాగరాజ, ఎర్రసేన, రమణానాయక్, బుజ్జు, సుబ్బయ్య, సయ్యద్‌బాషా, చిన్నరెడ్డెప్పరెడ్డి, శ్రీనివాసులు, హనీఫ్, పురుషోత్తంరెడ్డి,బాబు, రమేష్,అమరనాథరెడ్డి, మురళీమోహన్, ఇందిరమ్మ కాలనీ మునాఫ్, సుభాష్, శ్రీనాథ్, ఇస్మాయిల్‌రెడ్డి, రమణ, శ్రీనివాసులు, శ్రీనాథ్, కిషక్షర్ పాల్గొన్నారు.

బీసీ హక్కుల్ని హరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం

పీలేరు,డిసెంబరు 4 ప్రభాతవార్తః

పీలేరు తెదేపా రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశానుసారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి పలుపు మేరకు బీసీల హక్కుల్ని హరిస్తున్న వైకాపా ప్రభుత్వం బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని తెదేపా అనుబంధ సంఘాల రాష్ట్ర సాధికార కమిటీ బీసీ కార్యదర్శి పురం రామమూర్తి ప్రభుత్వాన్ని విమర్శించారు. తహశీల్దారు కార్యాలయ ఆవరణంలో బీసీ నాయకులతో నిరసన చేపట్టారు. అనంతరం తెదేపా బీసీ నాయకులతో కలిసి పీలేరు తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీకాంతమ్మ, ఈశ్వర, వసంతల రాజా, రమాదేవి, శ్రీనాథ్,రాజంపేట పీలేరు నియోజక వర్గాల బీసీ నాయకులు కార్యకర్తలు మైనారిటీలు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

వాల్మీకిపురం, డిసెంబరు 5 ప్రభాతవార్తః

స్థానిక జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణంలో ఈనెల 11న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జడ్జి సీహెచ్‌వి. రామకష్ణ అన్నారు. సోమవారం జడ్జి విలేకరులతో మాట్లాడుతూ జీవితకాలం కోర్టులు, కేసులు అంటూ కక్షదారులు కాలయాపన చేస్తూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని దీర్ఘకాలిక కేసులు సైతం జాతీయ లోక్‌అదాలత్ ద్వారా ఒకే రోజులో పరిష్కారం లభిస్తుందన్నారు. కోర్టు ఆవరణంలో నిత్యం ప్రీ సిట్టింగ్స్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాల ద్వారా కోర్టుకు వచ్చి కక్షిదారులు రాజీ మార్గంలో కేసులు నుంచి ఉపసమనం పొందవచ్చునని సూచిచారు. ఈ అవకాశాలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీసీలంతా ఐక్యమై ముందుకెళ్తాం

వాల్మీకిపురం, డిసెంబరు 5 ప్రభాతవార్త

బీసీలంతా ఐక్యమై మన హక్కుల సాధన కోసం కలిసి ముందుకెళ్తామని రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్ నరసింహులు, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్‌లు పిలుపునిచ్చారు. స్తానిక ఎంపీడీఓ కార్యాల యంలో సోమవారం బీసీ నాయకు లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈనెల 7వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చే బీసీల మహాసభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి బీసీలంతా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్య క్రమంలో సర్పంచి గుర్రప్ప, వైకాపా నాయకులు ఆనంద్, నరసింహులు, రాయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వాల్మీకిపురం, డిసెంబరు 5 ప్రభాతవార్తః

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని హెచ్‌ఎం అమర్నాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ పీపీసీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రపంచ భూసార పరిరక్షణ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్తులతో కలిసి హెచ్‌ఎం మొక్కలు నాటి నీరుపోశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటడం దానిని సంరక్షించుకోవడం బాధ్యతగా తీసుకున్నప్పుడే పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం కాపాడుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు శంకర, వెంకటేశ్వరరెడ్డి, నాగరాజు, నాగేశ్వర పాల్గొన్నారు.

ఉపాధి కల్పిస్తామని మోసం చేసిన యువతి అరెస్టు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

విదేశాల్లో ఉపాధి కల్పిస్తామని యువతిని మోసం చేసి విదేశాలకు పంపిన కేసులో నిందితురాలైన సల్మాను అరెస్టు చేసినట్లు రెండవ పట్టణ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన యువతిని పీలేరులోని సైనికవీధికి చెందిన సల్మా ఇదే ప్రాంతానికి చెందిన వినోద్‌కుమార్ వద్దకు పంపారు. అయితే వినోద్‌కుమార్ ఆమెతో లైంగిక వేధింపులకు పాల్పడడంతో ఆమె తిరిగి మదనపల్లెకు వచ్చేసింది. సల్మాను వినోద్‌కుమార్, అతని కుటుంబ సభ్యులు తిరిగి గురిచేయడంతో యువతి, తల్లి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితురాలైన సల్మాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కరాటే పోటీలలో కేశవరెడ్డి విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

కర్నూల్‌లోని నందికట్టుకూరురోడ్డులో శ్రీనివాస గార్డెన్‌లో సౌత్ ఇండియా కరాటే పోటీల్లో కేశవరెడ్డి స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ కరాటేలో ఉత్తమమైన ప్రతిభ కనపరచి 30మంది విద్యార్థులు బంగారు పతకాలు, 40 వెండి పతకాలు, 30 కాంస్య పతకాఉ సాధించారు. ఓవరాల్ చాంపిన్ ట్రోపిని కైవసం చేసుకొన్నారు. వీరికి తరీపదును ఇచ్చినటువంటి కరాటే మాస్టర్ సదాశివను, విద్యార్థులను కేశవరెడ్డి విద్యాసంస్థల ఛైర్మెన్ కేవవరెడ్డి అభినందించారు.

మండలాభివృద్ధికి కృషిచేయాలి

మండల మీట్‌లో ఎంపిపి

కేవి.పల్లె, డిసెంబరు 5 ప్రభాతవార్తః

మండల స్థాయి అధికారులు మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ ఈశ్వరమ్మ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు సమస్యలపై స్పందించడం లేదన్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శ్రవతి మాట్లాడుతూ జగనన్న కాలనీలో కనీస సౌకర్యాలు లేవన్నారు. గర్నిమిట్ట జగనన్న కాలనీలో నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని లబ్దిదారులకు బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అభివద్ధి పనుల్లో జాప్యం ఉండకూడదన్నారు. తిమ్మాపురం సర్పంచి లక్ష్మీదేవి మాట్లాడుతూ తిమ్మాపురంలో వేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఆరు నెలలుగా నీటికోసం గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తువ్వపల్లెల సర్పంచి ఆనందరెడ్డి మాట్లాడుతూ ఉపాధి పనులు వేగవంతం చేయాలంటే కూలీలకు వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. ఎంవి.పల్లె సర్పంచి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఉపాధిహామీ ఏపీఓ అంజనప్ప మాట్లాడుతూ ఉపాధి పనులు వేగంగా జరగడానికి ప్రజా ప్రతినిధులు సహకారం అవసరం అన్నారు. ఉద్యానశాఖ అధికారి సుకుమార్ రెడ్డి రాయితీపై డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్యారంపల్లె వైద్యాధికారి ఉదయ్‌కిరన్, ఎంపీటీసీ సభ్యులు గ్యారంపల్లె, గర్నిమిట్ట, ఎంవిపల్లె సూర్యనారాయణరెడ్డి, కస్తూరి, ఈశ్వర, ఎంపీడీఓ మహమ్మద్‌ఖదీర్, సర్పంచిలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ బిసి గర్జనకు తరలిరండి

గుర్రంకొండ, డిశెంబర్ 5, ప్రభాతవార్త

విజయవాడలో జరిగే బిసి గర్జనకు బిసిలు అందరూ తరలి రావాలని వైసిపి మండల కన్వీనర్ ముక్తియార్‌అలీఖాన్ మండల నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక గోల్డెన్ ఫ్లాజా కళ్యాణమండపంలో గ్రామనాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండీ వైసిపి శ్రేణులు వచ్చే కార్యకర్తలు, అభిమానులు తమ వద్ద పేరు నమోదు చేసుకోవాలని బస్సులను ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. రేపు 4 గంటలకు బస్సులు ఎంపిడిఒ కార్యాలయం నుండీ విజయవాడకు బయలుదురుతున్నట్లు తెలిపారు. బుధవారం 10గంటలకు బిసి గర్జన విజయవాడలో జరుగనున్నది కాబట్టి మండల నాయకులు, కార్యకర్తలు బిసి గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపిపి అప్పల్ల, మాజీ ఎంపిపి నక్కా చంద్రశేకర్, మండల ఆర్‌బికె అధ్యక్షులు జయ చంద్రారెడ్డి, ఆర్‌బికె డైరెక్టర్ మురాషావలి, నల్లకాసుల శేకర్, సుధాకర్, నాయ కులు జ్యోతిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

పేరుకు 56 కార్పోరేషన్లు..నిధులుఎక్కడ..

పెద్దమండ్యం డిసెంబర్ 5 ప్రభాతవార్త

జగన్ సర్కార్ పేరుకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రగల్భాలు పలికి బీసీలకు మేం అండగా ఉంటామని మూడున్నర సంవత్సరాలుగా డప్పు కొట్టుకుంటూ నిధులుఇవ్వకుండా మోసంచేస్తూ పబ్బం గడుపుతుందని టిడిపి మండల అధ్యక్ష్యుడు జిట్టా వెంకటరమణ అన్నారు. సోమవారం బిసి సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్ళించి బిసిలకు అన్యాయం చేస్తుందని తాసీల్దార్ నిర్మలా దేవికి వినతిపత్రం అందించారు. ఆదరణ పథకంను పునరుద్ధరించి ఏర్పాటు చేసిన 56 కార్పోరేషన్‌లకు నిధులు ఇవ్వాలి, మత్స్యకారులకు సబ్సీడీపైవలల, బోట్లు అందించాలి, చిన్న, మధ్యతరగతి పరిశ్రమలకు రాయితీపై రుణాలు, విదేశీ విద్యకు షరతులులేకుండా విద్యను ప్రోత్సహించాలని బీసీలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, గంగాధర, మహేష్, సాంబ, మధూ, బాబ్‌జాన్ పాల్గొన్నారు.

రూ.10లక్షలతో పాఠశాల సమావేశ ప్రాంగణానికి భూమిపూజ

పెద్దమండ్యం డిసెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1981-82 1990-91 బ్యాచ్ వారిఆర్థికసాయంతో పాఠశాలలో సమావేశ ప్రాంగణం ఏర్పాటుకు సోమవారం పాఠశాలప్రదాన ఉపాధ్యాయుడు గాజుల రామక్రిష్ణా, పూర్వవిద్యార్థులు భూమి పూజ చేశారు. కార్యక్రమానికి సహకరించిన పూర్వ విద్యార్థులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పాఠశాల సమావేశ ప్రాంగణంను అపురూపంగా విశాలంగా అన్ని వసతులు, హంగులతో రూపుదిద్దుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామచంద్రయాదవ్ ఇంటిపై వైసిపి దాడి అమానుషం

మదనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

వైఎస్ జగన్‌పాలనలో రాష్ట్రంలో బిసిలపై దాడులు చూస్తుంటే రాజ్యాంగం ఏ విధంగా ఉంటున్నారో అర్థమవుతోందని టిడిపి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి గంటానరహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బేరి కార్యక్రమానికి బయలుదేరుతున్న రామచంద్రయాదవ్ ఇంటిపై వైకాపా అను చరులు దాడి చేసి ఇంటిలోని వాహనాలను, ఫర్నిచర్‌లను ధ్వంసం చేయడం అమానుషమన్నారు. పోలీసులు ప్రేక్షత పాత్ర వహించడం వైకాపా పాలన ఎలా ఉందో అర్థమవు తోందన్నారు. టిడిపి నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష కార్యకర్తలను భయ పెట్టాలని చూస్తొందని కాని భయపడే వారు ఎవరూలేరన్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే పరిశ్రమలను తరమడమా

వాల్మీకిపురం, డిసెంబరు 5 ప్రభాతవార్తః

అభివద్ధి అంటే రాష్ట్రం నుంచి పరిశ్రమలను తరిమి వేయడమేనా అని తెదేపా రాజంపేట పార్లమెంటరీ మైనారిటీ నాయ కులు అబ్దుల్ రజాక్, తెదేపా సీనియర్ నాయకులు బొక్కసం రామకష్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం పట్టణంలోని జట్టిపాలెం ప్రాంతంలో ఇదేం కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలను పంచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అమరావతి రాజధాని అంటూ అధికారంలోకి వచ్చిపస్తుతం మూడు రాజధానులు అంటూ అభివద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్య క్రమంలో తెదేపా నాయకులు మురళి, సయ్యద్ బాషా, ఆనంద, సయ్యద్ షఫీ, మహమ్మదాలి పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి: ఎంపిఎం

కలికిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

బ్యాంకులచే తీసుకొన్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించాలని వెలుగు ఏపిఎం దేవసేన పేర్కొన్నారు. సోమవారం గుట్టపాలెం పంచాయితీలో జరిగిన విఓ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలుగు సభ్యులు తీసుకొన్న రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నారా లేదా అన్న అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రభాకర్, సంఘమిత్రాలు, సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి: సిపిఐ

కడప ఏడురోడ్లు, డిసెంబరు 5, ప్రభాతవార్త:

పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే రూ.1.80లక్షల నుంచి రూ.5లక్షల కు పెంచాలని, కాలనీల్లో రోడ్లు, నీళ్లు, విద్యుత్తు, రవాణా వంటి మౌలిక సదు పాయాలను కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇంటి స్థలం కేటాయించారన్న సంతోషం కంటే ఇంటి నిర్మాణం ఎట్లా పూర్తి చేయాలన్న ఆందోళన పేదలను వేధిస్తోందన్నారు. ఇంటిని తామే నిర్మించి లబ్దిదారులకు తాళం చెవి ఇస్తామని సీఎం ప్రకటించి ఇల్లు కట్టించకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మౌలిక వసతులు లేక నీళ్లను కూడా కొనాల్సిన పరిస్థితి దాపురించిందని లబ్ధిదారులు వాపోతున్నారన్నారు. అనంతరం ఆర్డీవో ధర్మచంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, నాగసుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, విజయ లక్ష్మీ, నగర సహాయ కార్యదర్శులు బాదుల్లా, మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు మనోహర రెడ్డి, సావంత్ సుధాకర్, జయన్న, బ్రహ్మం, మల్లికార్జున, ఆర్.బాబు, శంకర్ నాయక్, మునయ్య, భాగ్యలక్ష్మీ, భీమరాజు, సుబ్బరాయుడు, ఆచారమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, బద్రయ్య, ఓబులయ్య పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించండి : ఎస్‌పి

కడప క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

జిల్లాలో బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్సు ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

స్నేహాలయ షెల్టర్ హోంను ఆకస్మిక తనిఖీ జడ్జీ కవిత

కడప లీగల్, డిసెంబరు 5, ప్రభాతవార్త:

కడప నగరం ప్రకాష్‌నగర్‌లో ఉన్న స్నేహాలయ షెల్టర్ హోంను సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్) పథకం 2016 గురించి వివరించారు. షెల్టర్ హోంలో ఉన్న వారి ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని హోం వారిని ఆదేశించారు. సీనియర్ సిటిజన్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కడప వారి దృష్టికి తీసుకు రావచ్చన్నారు. కార్యక్రమంలో షెల్టర్ హోం నిర్వాహకులు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

బాబ్రీ మసీదు విధ్వంసాన్ని బ్లాక్‌డేగా గుర్తించండి

కడప ఏడురోడ్లు, డిసెంబరు 5, ప్రభాతవార్త:

ముస్లిం సమాజం నేటికి బాబ్రీ మసీ దు విధ్వంసం జరిగి 30 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రతి ముస్లిం బ్లాక్ డే గుర్తించండని బాబుభాయ్ పిలుపు నిచ్చారు. మసీదు ముస్లింలకు ప్రతీక అన్నారు. బాబ్రబీ విషయం కోర్టు తీర్పు చెప్పినా కోర్టులో ఉన్న దానికి సంబంధం లేకుండా ప్రతి ముస్లింలు తమ ఎడమ భుజానికి నల్ల రిబ్బన్ కట్టుకొని మీ పనులు నిర్వహించుకోవాలన్నారు. ఎటువంటి ప్రదర్శనలు అవసరం లేదన్నారు. బాబ్రీమసీదు విధ్వంసానికి వేదనగా ఇలా వ్యవహరించడండని పిలుపునిచ్చారు.

బీసీలపై నిర్లక్ష్యం తగదు : టిడిపి

పెద్దతిప్ప సముద్రం డిసెంబర్ 5, ప్రభాతవార్త

బీసీల హక్కుల పై నిర్లక్ష్యం తగదు. టిడిపి నాయకులు. పెద్ద తిప్ప సము ద్రం. డిసెంబర్ 5. ప్రభాతవార్త. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు. మన బీసీలకు ఇదే కర్మ టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు బీసీలపై అక్రమాలు దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయని, రాష్ట్ర జనాభాలో 50శాతంపై జనాభా ఉన్న వెనుక బడిన తర గతులు బీసీలకు గడిచిన మూడున్నర సంవత్సరం నుంచి అధికార వైసీపీ ప్రభు త్వం బీసీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో పిటిఎం టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ లకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇంచార్జ్ తహసిల్దార్ విద్యాసాగర్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శివానంద. కార్య నిర్వహ కార్యదర్శి మస్తాన్. మాజీ ఎంపీటీసీలు చిన్న. సుబ్బు రాము. టిడిపి నాయ కులు కత్తి ఆదినారాయణ. తాడివాండ్లపల్లి సుధాకర్ రెడ్డి. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు తీవ్ర అన్యాయం

కలికిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో బిసిలకు తీవ్రమైన అన్యాయం జరుగు తోందని రాజంపేట పార్లమెంటు టిడిపి కురబసంఘం అధ్యక్షులు బి.జనార్ధన్ గౌడ్ అన్నారు. సోమవారం బిసి సమస్యలు పరిష్కరించాలని బిసి సంఘం నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ చాణిక్యకు వినతిపత్రం అంద జేశారు. అనంతరం జనార్ధన్‌గౌడ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో విద్య, ఉద్యోగ, ఉపాధి రంగంలో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, మాజీ జడ్పిటిసి మాలతి, కలికిరి మాజీ సర్పంచ్ ఆంజమ్మ, మండల టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు అశోక్‌కుమార్, నాయకులు వెంకటపతి, అప్రోజ్, మున్వర్ అలి పలువురు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ప్రమాదానికి గురైన అంబులెన్స్

నందలూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని బాహుదానదిపై హైవే రహదారిలో కడప రిమ్స్ నుండి రాజంపేటకు వెళుతున్న 108 అంబులెన్స్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఎదురుగా డివైడర్‌ను ఢీకొనడం జరిగింది. ఇందులో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకొన్నారు. ఘటనా స్థలానికి వెంటనే చేరుకొన్న నందలూరు పోలీసు సిబ్బంది 108 వాహనాన్ని పరిశీలించి క్రేన్ ద్వారా వాహనాన్ని రోడ్డుపక్కకు తరలించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశామని ఎఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపారు.

పేదల ఇంటివద్దకే వైద్యసేవలు

నందలూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త

పేదవారికి ఇంటివద్దకే వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలి ఫిజిషియన్ పథకాన్ని గ్రామాల్లోని పేదలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫిసర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆడపూరు సచివాలయంలో వృద్ధులకు బిపి, చక్కెరవ్యాధిగ్రస్థులకు, గర్భిణులకు, తల్లులకు, పిల్లలకు, క్షయ ఇతర జబ్బులకు వైద్య పరీక్షలు, చికిత్స ఇతర సేవలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మీ, ఎఎన్ఎం సుమలత, హెల్త్ ఆఫిసర్ సుబ్బయ్య, ఆశ

వాసవీ క్లబ్ గవర్నర్‌కు ఘన సన్మానం

బద్వేలు వాసవీ, వనిత క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

పేద ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేయాలి - వాసవీ క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్

వాసవీ క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్‌ను సత్కరిస్తున్న బద్వేలు వాసవీ క్లబ్ సభ్యులు.నూతన వాసవీ, వనిత క్లబ్ సభ్యుల ఫొరాలను పరిశీలిస్తున్న గవర్నర్ తల్లం సుధాకర్.

బద్వేలు అర్బన్, డిసెంబరు 05 ప్రభాతవార్త :

బద్వేలు ప్రాంతంలో అనేక మంది పేద ఆర్యవైశ్యులు చాలీ చాలని వ్యాపారాలతో ఇబ్బంది పడుతున్నారని, అటువంటి ఆర్యవైశ్య వ్యాపారస్తులను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని వాసవీ క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్ బి.మఠం, జి.వి.సత్రంతో పాటు బద్వేలు వాసవీ, వనిత క్లబ్ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా గవర్నర్ తల్లం సుధాకర్‌కు బద్వేలు వాసవీ క్లబ్ అధ్యక్షులు తిరువీధి మురళీ కృష్ణ, సెక్రటరి చిందుకూరి శివ శంకర్, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ జాయింట్ ట్రెజరర్ కొప్పరపు గరు ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ చాటకొండు వెంకట సుబ్బయ్య, జిల్లా సెక్రటరి బెస్తమల్ల సునీల్ కుమార్‌తో పాటు పలువురు వారికి సాదరంగా ఘన స్వాగతం పలికి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవీ క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్ సమక్షంలో 2023 సంవత్సరానికి గాను వాసవీ, వనిత క్లబ్ నూతన కమిటీకి సంబంధించిన దరఖాస్తు ఫారాలను వారికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ముఖ్యంగా వ్యాపారస్తులు కొంత మంది ఫైనాన్స్‌లో డబ్బులు తెచ్చుకొని జీవనోపాధి కొరకు వినియోగించుకుంటున్నారని, అటువంటి వారికి స్వయం ఉపాధి కోసం వడ్డీ లేని రుణాలను కూడా త్వరలో మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. తమ వంతు సహాయ సహకారాలు బద్వేలు క్లబ్‌లకు ఎప్పటికీ ఉంటుందని, త్వరలోనే నూతన కమిటీ సభ్యుల పేర్లను వెల్లడిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చిట్వేలి నూతన ఎంపిడిఒగా పద్మభూషణ్‌రెడ్డి బాధ్యతలు

చిట్వేలి, డిసెంబరు 5 ప్రభాతవార్త

చిట్వేలి మండల అభివృద్ధి అధికారిగా పద్మభూషణ్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పెనగలూరు ఎంపిడిఒ కార్యాలయం నందు పరిపాలన అధికారిగా తాను పనిచేసినట్లు ప్రస్తుతం ఎంపిడిఒగా చిట్వేలికి బదిలీ అయినట్లు పేర్కొన్నారు. గతంలో చిట్వేలిలో పనిచేసిన అనుభవం ఉందని, ప్రజలందరికి అందుబాటులో ఉంటూ తన దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకై కృషి చేస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా పనిచేస్తూ మండల అభివృద్ధికి దోహదపడతానని అన్నారు.

బూత్ మెంబర్లు కష్టపడి పనిచేస్తే టిడిపికి పూర్వవైభవం వస్తుంది

- మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 5ప్రభాతవార్త:

2024 ఎన్నికలలో కలిసి పోరాడుదామని, మన అభ్యర్థి అఖండ మెజార్టీతో గెలుపించుకుందామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. కలసపాడు మండల టిడిపి బూత్ కమిటీ మె ంబర్స్, కన్వీనర్ల సమీక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూత్ మెంబర్లు కష్టపడి పని చేస్తేనే టిడిపికి పూర్వవైభవం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ రంతుల్లా, మండల టిడిపి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

కడప కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:

నక్కల వేణుగోపాల్‌పై దాడి చేయడం బాధాకరమని బీజేపీ నాయకులు బాల కృష్ణ, లక్ష్మీ నారాయణంరెడ్డి, బీజేపీ నాయకురాలు ఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు, పడాల కల్యాణి, శ్రీరామరాజ్యం, హిందుత్వ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అంబాబత్తుల అండకొండ రాముడు అన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం కడప కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 27న అశోక్‌నగర్‌లో నక్కల వేణుగోపాల్‌పై ఒక చర్చికి సంబంధించిన వారు దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామన్నారు. అక్కడ అనుమతులు లేని చర్చిలపై కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, హిందూ సంఘాల నేతలు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

వాల్మీకిపురం, డిసెంబరు 5 ప్రభాతవార్తః

కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని విరలం పంచాయతీలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు విరలంకు చెందిన జయకష్ణ భార్య నాగవేణి(35) కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెంది సోమవారం రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయం చూసి ఉరివేసేకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన నాగవేణిని కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే మతి చెందింది. మతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై బిందుమాధవి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గురుకుల కళాశాల విద్యార్థుల తరలింపు ఆపాలి

బ్రహ్మంగారి మఠం, డిసెంబరు 05 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని డా॥ బి.ఆర్. అంబేద్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ఇంటర్మీడియేట్ విద్యార్థులను సగిలేరు గురుకుల పాఠశాలకు తరలింపును వెంటనే ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో కలిసి డిసివో సుకన్యాకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు తెలుగు గంగ కాలువలో గల్లంతై మృత్యు వాతపడిన సంఘటన విధితమే అని, విద్యార్థులకు రక్షణ కల్పించకుండా అధికారులు రాత్రికి రాత్రే విద్యార్థులను సగిలేరు గురుకుల పాఠశాలకు తరలించడం ఎంత వరకు సమంజసం అని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇంటర్మీడియేట్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న 67 మంది విద్యార్థులను తరలించడం దారుణమని, విద్యార్థులకు రక్షణ లేకపోగా మౌళిక వసతులు లేకపోవడంతో ఇక్కడ ఎవరూ ఉండలేక ఇళ్ళకు వెళ్ళిపోతున్నారని, కావున విద్యార్థులను యధావిధిగా బ్రహ్మంగారి మఠం గురుకుల కళాశాలలోనే కొనసాగించాలని డిమాండ్ చేయడంతో స్పందించిన డిసివో సుకన్య బ్రహ్మంగారి మఠం గురుకుల కళాశాలలోనే విద్యార్థులకు తరగతులు నిర్వహించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, అజయ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల పరామర్శ

అట్లూరు, డిసెంబరు 05 ప్రభాతవార్త :

అట్లూరు మండలం ఆకుతోట పల్లె గ్రామానికి చెందిన సిద్దవటం శేషారెడ్డి, ప్రభావతి కుమార్తె నవీన మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను సోమవారం బద్వేలు మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ పరామర్శించారు. నవీన ఇంజనీరింగ్ చదివి బెంగుళూరులో ఉద్యోగం చేస్తుండగా అకస్మాత్తుగా జ్వరం రావడంతో మెరుగైన చికిత్స కోసం ఏలూరు సిమ్స్ హాస్పిటల్‌లో వైద్య చికిత్సలు అందిస్తుండగా నవంబరు 19న ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబీకులు, బంధువులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మల్లిఖార్జున రెడ్డి, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు మల్లి ఖార్జున రెడ్డి, టీడీపీ నాయకులు కె.వి.సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, నరసారెడ్డి, జయక్రిష్ణారెడ్డి, చిలిపి క్రిష్ణారెడ్డి, గంగిరెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై డీలర్ల సమావేశం

బద్వేలు రూరల్, డిసెంబరు 05 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల డీలర్లకు ఏడిఏ మర్రిపాటి నాగరాజు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ షాపు లైసెన్స్‌లు మరియు ధరల పట్టిక, స్టాక్ పొజిషన్ రిజిష్టర్‌లు సక్రమంగా నిర్వహించాలని, అలాగే రైతులకు విక్రయించిన ఎరువులు, పురుగు మందులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, లేని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, డీలర్లు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి ఆపదలో ఉన్నవారికి వరం : ఎమ్మెల్యే మేడా

రాజంపేట అర్బన్, డిసెంబరు 5 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ మంచి వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడేవారికి సిఎం సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బోయనపల్లెలోని తన కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 3.88 లక్షల రూపాయల విలువైన చెక్కులను పలువురు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందరం వేణుగోపాల్‌రెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

మండలంలోని సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యాబోధన ఎలా జరుగుతుందో తెలుసుకొన్నారు. మధ్యాహ్న భోజనం ఎలా పెడుతున్నారని అడిగారు. స్వయంగా ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం టీచర్ ఎమ్మెల్యేని అంగన్వాడి కేంద్రానికి భవనం మంజూరు చేయాలని కోరారు. త్వరలోనే అంగన్వాడి కేంద్రానికి భవనం మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

సిహెచ్ఎస్ సేవలకు లభించిన వివేకానంద సేవారత్న పురస్కారం

చిట్వేలి, డిసెంబరు 5 ప్రభాతవార్త

చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటి సేవలకు గుర్తింపుగా 2022 సంవత్సరానికిగాను వివేకానంద సేవారత్న పురస్కారం లభించినట్లు బాధ్యులు గాడి ఇంతియాజ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రొద్దుటూరులోని ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి రాయలసీమ ప్రాంతంలోని వివిధ రంగాల్లో విస్తృత సేవలందించిన 30 స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాడి ఇంతియాజ్ మాట్లాడుతూ 'మానవసేవే మాధవసేవ' అన్న తలంపుతో విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు నిర్వహణ, కరోనా విపత్తుల సమయంలోనూ, అన్నమయ్య ముంపు బాధితులను ఆదుకోవడంలోనూ తమదైన నిస్వార్థ సేవలను అందించినందుకు ఫలితంగా మా సంస్థను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు.

అనుమతి పొందిన దుకాణాల్లోనే ఎరువులు కొనుగోలు చేయాలి

పులివెందుల రూరల్, డిసెంబరు 5, ప్రభాతవార్త :

రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ అశోక్‌రెడ్డి

రైతులు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన దుకాణాల్లోనే ఎరువులు కొనుగోలు చేయాలని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు అశోక్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్టాకు, రిజిష్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్, ఫోన్ ద్వారా తక్కువ ధరకు లభించే ఎరువులను రైతులు కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారి వద్ద కొనుగోలు చేస్తే ఏదైనా పొరపాటు జరిగిన సమయంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు.

ఉద్యోగులను నమ్మించి మోసగించిన సీఎం

వేంపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రభుత్వ, విశ్రాంత, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి సోమవారం మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు చెప్పిందొకటి, అధికారంలోకి వచ్చాక చేస్తోంది మరొకటి అన్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, సకాలంలో పీఆర్సీ అమలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం హామీలు ఇవ్వడంతో నమ్మి ఓట్లే శారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక హామీలు తుంగలో తొక్కారన్నారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మూడున్నరేళ్లు అయినా రద్దు చేయలేదన్నారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించకపోగా మూడున్నరేళ్లలో దాదాపు 50వేల మందిని ఉద్యోగం నుండి ప్రభుత్వం తొలగించిందన్నారు. దశల వారిగా 2.50లక్షల మందిని తొలగించేందుకు ప్రణాళికలు ప్రారంభించారన్నారు. వైకాపా మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని సీఎం జగన్ ప్రభుత్వాన్ని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

బీసీ గర్జన సభను విజయవంతం చేయండి

వేంపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త :

జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విజయవాడలో నిర్వహించతలపెట్టిన బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన వేంపల్లెలో మాట్లాడుతూ బీసీల అభివృద్ధి సంక్షేమం వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల పట్ల చిత్తశుద్ధితో అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ఏ ప్రభుత్వాలు చేపట్టని విధంగా వైకాపా ప్రభుత్వం బీసీ సబ్‌ప్లాన్ కార్పొరేషన్ ద్వారా అధిక నిధులు కేటాయించి బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అలాగే బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని, బ్యాక్ బోన్ క్యాస్ట్‌గా తీర్చిదిద్దిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఈనెల 7న విజయవాడలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో బీసీ గర్జన సభ ఏర్పాటు చేశారని, ఈ సభకు ముఖ్య అతిథిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని వైకాపాకు చెందిన బీసీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వేంపల్లె నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

వైభవోపేతంగా అయ్యప్ప స్వామికి అభిషేకం

రాయచోటి.డిసెంబర్ 05 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం చెక్‌పోస్ట్ శివాలయం సర్కిల్ నందు ఉమామహేశ్వర ఆలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వైకాపా నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి సౌజన్య ంతో ఆలయ కమిటి సభ్యులు అరమాటి శివగంగిరెడ్డి గురుస్వాములు రామాంజులు, సుబ్బయ్య, అయ్యప్ప స్వాములతో కలసి ఆలయ ప్రధానార్చకులు నటరాజశర్మ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయం కాలం విద్యుత్‌దీప కాంతులతో అయ్యప్ప స్వామి భక్తి గీతాలు హైదరాబాద్ (కోదాడ) జొన్నలగడ్డ వెంకటరమణ చే వేశదారణ (శబరిమల, తిరుమల) నెల్లూరు వారిచే సూరికోలాట బృందంతో, తమిళనాడు అంబూరు వారిచే పుష్పపల్లకిలో స్వామివారి ఊరేగింపు జరుగునట్లు వారు తెలిపారు. తదుపరి స్వాములకు బిక్షను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కావునా రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి అయ్యప్ప స్వాములు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆలయకమిటి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

సమస్యలపై గళమెత్తితే ప్రభుత్వం విద్యార్థుల గొంతునొక్కడం దుర్మార్గం

టీటీడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి.డిసెంబర్ 05 ప్రభాతవార్త

సంక్షేమ హాస్టల్‌లో నెలకొని ఉన్న సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నేతలు గళం విప్పితే ఈ ప్రభుత్వం పోలీస్‌ల చేత విద్యార్థుల గొంతు నొక్కడం దుర్మార్గపు చర్య అని టీటీడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొ ంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి నేతలు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వడమే కాకుండా సోమవారం రాయచోటి పట్టణంలోని నేతాజి సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసనకు ప్రయత్నించగా మద్యలోనే పోలీస్‌లు అడ్డగించి వారిని బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ప్రసాద్‌బాబు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారిని పరామర్శించడ మే కాకుండా వారి ఉద్యమానికి మద్దతు తెలిపారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసి సంక్షేమ హాస్టల్‌లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్‌లతో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న టిఎన్ఎస్ఎఫ్ నేతలను పోలీస్‌లు అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడం సిగ్గుచేటన్నారు.

వైసిపి ప్రభుత్వంలో బిసీలకు తీవ్రమైన అన్యాయం

టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్

ప్రొద్దుటూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

రాష్ట్ర జనాభాలో 50% పైగా జనాభా ఉన్న వెనుకబడిన తరగతులకు గత మూడున్నర సంవత్సరం నుండి వైసీపీ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తుందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం స్థానిక తహసిల్దార్‌కు నియోజకవర్గ టిడిపి బీసీ ల నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులు కులవృత్తులు చేసుకుంటూ జీవనం సాగించే బీసీల అభివృద్ధి శూన్య మైందన్నారు బీసీల హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధు లు నుండి స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో బీసీలు నిరాధా రణకు గురయ్యారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రద్దు చేసిన పది శాతం రిజర్వేషన్లను పునరుద్ధరణకు శాసనసభలో తీర్మానం చేయాలని పార్లమెంట్ సభ్యులతో కేంద్రం పై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధు లను తిరిగి బీసీల అభివృద్ధికి ఖర్చు చేయాలని, ఆదరణ పథకాన్ని పునరుద్ధరించా లని, బీసీ కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేయాలని, షరతులు లేకుండా విదేశీ విద్యా పథకాన్ని కొన సాగించాలని, ప్రభుత్వ సలహాదారులు వైస్ ఛాన్సలర్‌లలో 34% బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ స్టడీ సర్కిల్‌లకు పూర్వ వైభవం కల్పించాలని, బీసీ నేతలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గురప్ప యాదవ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్ల బోతుల నాగరాజు, రాష్ట్ర సాధికారిక కమిటీ కార్యదర్శి అంపావతిన సుబ్బరాయుడు, బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, బీసీ పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి సుబ్బరాజు, టిడిపి నాయకులు సుబ్బరాయుడు, మల్లేష్, మహేష్ కుమార్, దస్తగిరి, సుబ్బరామయ్య, గురప్ప యాదవ్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్పందన అర్జీదారులకు ఉచిత భోజనాలు

రాయచోటి టౌన్.డిసెంబర్ 05 ప్రభాతవార్త

రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఎస్పీ కార్యాలయాల్లో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్సెల్‌లకు వచ్చే అర్జీదారులకు ఉచితంగా రాయచోటి నియోజవర్గం శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి భోజనాలు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం వస్తుంటారు. ఈ కార్యాలయాలు ఊరి బయట ఉండటంతోనూ, సమీపంలో భోజన హోటళ్లు అందుబాటులో ఉండకపోవడంతో అర్జీదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారు. గ్రీవెన్సెల్ రోజున కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులు, ప్రజలు బోజనాలుకు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రెండు కార్యాలయాలు వద్దకు సోమవారం ఎంతమంది వస్తున్నారనే అంచనాలను సిద్ధం చేసుకుని సుమారు 350 మందికి ఉచితంగా అరటిపండుతో సహా రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. అన్నదానం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, మార్కెట్ యార్డు కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కొలిమి చాన్‌బాష, ఫయాజ్ అహ్మద్, సుగవాసి శ్యామ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

-మైనార్టీ నేత బేపారి మహమ్మద్‌ఖాన్

రాయచోటి టౌన్.డిసెంబర్ 05 ప్రభాతవార్త

యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్‌సిపి మైనార్టీ నాయకులు బేపారిమహమ్మద్ ఖాన్ తెలిపారు. జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా వాయిల్పాడులో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో రాయచోటి టీం ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో రాయచోటి టీం సభ్యులును అభినందిస్తూ సోమవారం వైఎస్సార్‌సిపి మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ తన కార్యాలయంలో టీం కోచ్, సభ్యులను నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మహమ్మద్‌ఖాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్న సంకల్పంతో